# వర్ణసమామ్నాయమున 'క్ష'కారము

కల్లూరి వేంకటసుబ్రహ్మణ్యదీక్షితులు

'ఓనమాలు' దిద్దించిన తొలిగురువుల యుపదేశముస్మృతి నాయీ వ్రాఁతకు బలమిచ్చుచున్నది. కనుక నయ్యనంత 'గురు' శబ్దవాచ్యమగు నఖండజ్యోతి కిదే జోహారు.

అకారాదిక్షకారాంతవర్ణమాల ప్రథమోపదిష్టమగుట మఱపునకు రాదు. పెద్దఱికము హద్దుమీఱిన కొలఁది 'క్ష'కారము క్ర-క్య మొదలగువానివంటి సంయుక్తాక్షరమే కాని ప్రత్యేకవర్ణము కాదనియు, చిన్నబడిపంతుళ్లగుట నాచిన్నతనపు గురువు లట్లు నేర్పిరనియు ననఁదగు స్థితికి వచ్చినారము. ఆంధ్రభారతీసేవా సమాసాదిత పుణ్యాధార నాప్రామాణికాతిక్రమణపంకము నిఁకనైనఁ గడిగికొని, క్షమార్పణము సెప్పుకొందమని యీవ్యాసముం బ్రకటింప సాహసించితిని.

ఆంధ్రలాక్షణికులు 'క్ష'కారము నొక మాఱు గదిపిచూచినవారే కాని, యదియు నొక సంయుక్తాక్షరము, దాని జోలి మన కేల యని తమదారింబోయినవారు కారు. అందులకు వారికిని ప్రథమగురూపదేశమే కారణము. తుదకుఁ గాదన్నను, అది వర్ణసమామ్నాయమునఁ బ్రత్యేకవర్ణమగునా కాదా, యని తొలుత లాక్షణికుల హృదయ ప్రబోధమున రేకెత్తిన యాశంకయే నేను నిరూపింపఁబోవు నద్దాని వైశిష్ట్యమునకుఁ బ్రబలాధార మగుచున్నది. కనుక శిష్టాతిక్రమణ దోషభయమును నాకు లేదు.

అప్పకవి

ఆగమజ్ఞులు దొడ్డబీజాక్షరంబు
లందు లేకున్కి సన్నంబు నదియుఁగూడ
నొకటిగాఁ జేసి బీజోపయోగి గాన
క్షాను జేకొనిరది శబ్దసరణి గాదు
కాకు'షా' జన్మమైన క్షకార మగుట
దలఁప కేఁబదిలిపులలో దానిఁగూర్చి
తొలుత భిన్నాక్షరంబైన దొడ్డళాను
విడిచిపెట్టె ననంతుండు వెట్టి గాఁడె?"

అని తనసిద్ధాంతమును వాకొనియె.

అకారాదివర్ణమాతృకలకు మంత్రశాస్త్రమున వినియోగము కలదు. అందు వర్ణమాలలో 'క్ష'కారము మేరుపూసగా గణించు నాచారమునుగలదు. మఱియు 'అ'కారము మొదలు 'క్ష'కారముదనుకఁ గల వర్ణమాలను బ్రత్యాహారముచేయుచు 'ఆదిక్షాంతలిపిః' అను మంత్రశాస్త్రపాఠముంబట్టి 'అక్ష' మాలయను పద మేర్పడినది (కొందఱు 'అక్షర'మును ఆదిక్షాంతవర్ణ ప్రత్యాహారఘటిత మనిరి. కాని యది సరికాదు. 'నక్షరతీత్యక్షరః' అని యేర్పడిన దక్షరము). ఆగమజ్ఞుల మతముంబట్టి 'క్ష'కారము వర్ణసమామ్నాయసిద్ధమనిన యప్పకవిమాట కిది నా వివరణము. ఇఁక నాతఁడు 'శబ్దసరణి కాదు' అనెను. అది సరికాదు.

కవికల్పలత-శబ్దస్తబకమున
"ఆదిఴాంతలిపౌ కాది
ఴాంతశబ్దగవేషణమ్,
చిత్రానుప్రాసయమక
శబ్దనిశ్చయకృ ద్భవేత్"
—అనుప్రాసకుసుమము.

అని సుప్రసిద్ధాలంకారికుఁ డగు దేవేశ్వర మహాకవి యమకకవిత్వమును నేర్చుకొను రీతిని ఉపదేశించుచు నుల్లేఖించెను. ఇట నాగమ ప్రసక్తిలేదు. వాఙ్మయశాఖలో నుట్టంకితము. కనుక కేవల భాషాతత్త్వవేత్తల మతమునను అకారాదిఴకారాంతములు వర్ణము లనుట సంప్రదాయరూఢ మనుట నిర్వివాదమే.

ఉచ్చారణముంబట్టియు 'ఴ' కారము నకు వైశిష్ట్య మక్షరతత్త్వవేత్తలకు గోచరింపకపోదు. సంయుక్త వర్ణోచ్చారణమున క్+ర=క్ర, క్+త=క్త అనువానిలో 'క' కారమును, రేఫ తకారాదులయు నుత్పత్తిక్రమ మాయాస్థానములయందు స్పష్టముగా గోచరించుటయేకాక రెండు వ్యంజనములయొక్కయు ప్రత్యేకధ్వని శ్రవణగోచరమగుచునే యుండును. కాని క్+ష=ఴ.

అనుచో 'క' కార మంతర్లీనమై, యిది సంయుక్తాక్షరము లన్నింటికంటె నొక యవాచ్యమగు వైలక్షణ్యమును సంపాదించుచున్నది. కనుక శబ్దసరణియందు నిద్దానికిఁ బ్రత్యేకత సాధింపరానిది కాదు. (మోక్+షము) మోఴము ఇత్యాదుల భేదము సరయు నది.

ఈస్థితిలో నిద్దానికి గీర్వాణవాణియందలి వర్ణసమామ్నాయమున లాక్షణికమగు ప్రత్యేకత యీయఁబడలేదుగదా యన్న నది యొక బాధకము గాదు. ఆభాషలో నందువలనఁ గలిగిన లాక్షణికమగు ప్రక్రియాలోపము లేకపోవుటయే కారణము. కాని ఆంధ్రభాషలో నీయక్షరమునకుఁ బ్రత్యేకత యంగీకరింపకున్నచో నాలోపమును గలుగుచున్నది. చూడుఁడు!

ద్రుతసంధియందుఁ బరుషములకు సరళాదేశము విహితముకదా! అట్టియెడ
"ఈదృశగుణగణనిధికిని
వేదార్థ కవిత్వతత్త్వ విధివిత్పతికిన్
ఴ్మాదివిజకవిజనాళి
ర్వాద. ........" —కాశీఖండము.
అనుచో 'ఴ్మా'కు సరళత్వము రావలసినదే కదా! వచ్చెనా? ద్రుతముపై క్ర, త్య ఇత్యాదు లున్నపుడు రాకమానునా? 'ఴ' తక్కుంగల సంయుక్తాక్షరములతోఁ బాటిదే యగుచో నీవ్యత్యాసమునకుఁ గతమేమి? కనుక సంస్కృతమున 'ఴ'కారమునకుఁ బ్రత్యేకత వ్యావహారికమును, ఆంధ్రమున లాక్షణికముగూడ ననుట సిద్ధాంతము.

ఆంధ్రవాగనుశాసనుఁడు మొదలగు లాక్షణికులలో నొక్కయనంతుఁడుమాత్రము
"యరలవ లంతస్థులు నాఁ
బరగును శషసహలు దేటపడ నూష్మలనన్
సొరిది ఴకారము గూడుక
సరిఁ నేఁబది యయ్యె వర్ణసంఖ్య ధరిత్రిన్"
అని ఴకారప్రత్యేకత వివరించెను. అది శబ్దసరణిగాదని తొలుతటిరీతి ననంతుని వెక్కిరింపఁ జేసినాఁ డప్పకవి. ఇందెవరు వెట్టివారో విజ్ఞులు నిర్ణయింతురుగాక!